Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | హైదరాబాద్ | శుక్రవారం 14.06.2024

# DYNAMIC

## తెలంగాణ సర్కార్ సరికొత్త పథకం


తెలంగాణవీణ, హైదరాబాద్



రాష్ట్రంలోని అక్కాచెల్లెమ్మలకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా శక్తి పథకం కింద మరో సర్వీస్‌ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో 'మహిళా శక్తి – క్యాంటీన్ సర్వీస్' ల ఏర్పాటుకు సీఎస్ శాంతి కుమారి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి – క్యాంటీన్ సర్వీస్ ' లను ఏర్పాటు చేస్తున్నట్టు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని అక్కాచెల్లెమ్మలకు తెలంగాణ ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా శక్తి పథకం కింద మరో సర్వీస్‌ల ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో 'మహిళా శక్తి – క్యాంటీన్ సర్వీస్' ల ఏర్పాటుకు సీఎస్ శాంతి కుమారి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 'మహిళా శక్తి – క్యాంటీన్ సర్వీస్ ' లను ఏర్పాటు చేస్తున్నట్టు సీఎస్ శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్‌లు, పారిశ్రామిక ప్రాంతాలలో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు సీఎస్. ఇప్పటికే, అన్న క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీ కా రసోయ్ అనే పేరుతో బెంగాల్ లో నడుస్తున్న క్యాంటీన్‌ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు.

## గ్రేస్ మార్కులు రద్దు

తెలంగాణవీణ,జాతీయం



నీట్–యూజీ పరీక్షపై భారీస్థాయిలో వివాదం చెలరేగుతున్న వేళ.. గ్రేస్ మార్కులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సమయం నష్టపోవడం, ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల్లో గందరగోళం, పరిపాలనాపరమైన ఇతర కారణాలతో మంది విద్యార్థులకు కేటాయించిన గ్రేస్ మార్కులను రద్దు చేస్తున్నట్లు సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ అభ్యర్థుల వాస్తవ మార్కులు (గ్రేస్ మార్కులు కాకుండా) వెల్లడిస్తామని, వారికి తిరిగి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని పేర్కొంది. ఒకవేళ వారు పరీక్ష రాయడానికి ఇష్టపడకపోతే, మే 5న జరిగిన నీట్ పరీక్షలో వారికి వచ్చిన మార్కులను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటామని చెప్పింది. ఈ నిర్ణయాన్ని ఎన్టీఏ నియమించిన కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తీసుకున్నామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనానికి కేంద్రం తరఫున న్యాయవాది కను అగర్వాల్ తెలిపారు. మే 5న జరిగిన నీట్ పరీక్షలో 1563 మంది విద్యార్థులకు అదనంగా. గ్రేస్ మార్కులు ఇచ్చారు. ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల్లో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద సమయం కోల్పోవడం, ఇతర పరిపాలనా కారణాలతో వీటిని కలిపారు. ఈ మార్కుల కేటాయింపుపై 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ సీఈవో అలఖ్ పాండే సహా ఇతరులు వేసిన పిటిషన్లపై గురువారం సుప్రీంకోర్టు విచారణ నిర్వహించింది. ఈ సందర్భంగా 1563 మంది విద్యార్థుల కోసం ఈ నెల 23న మళ్లీ ప్రత్యేకంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, ఫలితాలను ఈ నెల 30లోపు విడుదల చేస్తామని కేంద్రం తెలిపింది. ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ యథావిధిగా జులై ఆరున ప్రారంభమవుతుందని పేర్కొంది. కేంద్రం వాంగ్మూలాన్ని రికార్డు చేసుకున్న సుప్రీంకోర్టు గ్రేస్ మార్కుల విషయంలో దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసింది. నీట్ ప్రశ్నపత్రం లీక్, ఇతర అక్రమాల విషయంలో దాఖలైన పిటిషన్లపై జులై 8న విచారించనుంది. గ్రేస్ మార్కులపై అభ్యంతరం తెలుపుతూ 'ఫిజిక్స్ వాలా' విద్యాసంస్థ పిటిషన్ వేయగా.. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతర అక్రమాలపై అబ్దుల్లా మహమ్మద్ ఫయాజ్, షేక్ రోషన్ మొహిద్దీన్ వేశారు. గ్రేస్ మార్కుల కేటాయింపు పద్దతిని సవాల్ చేస్తూ మరో పిటిషన్‌ను నీట్ అభ్యర్థి కార్తీక్ దాఖలు చేశారు.

## కేసీఆర్, హరీష్ రావులకు నోటీసులు



తెలంగాణవీణ, హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టుపై బహిరంగ విచారణకు రెడీ అవుతోంది జస్టిస్ చంద్రఘోష్ కమిషన్. ఈ ఎపిసోడ్‌లో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌కు నోటీసులు ఇవ్వబోతోందని టాక్. త్వరలో మరోసారి ఆకస్మిక పర్యటనలకు రెడీ అవుతోంది కమిషన్. నిన్న హైడ్రాలజీ, నిపుణుల కమిటీలను విచారించిన జస్టిస్ ఘోష్.. నేడు ఇంకొందరిని పిలిచింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ విచారణ వేగవంతంగా కొనసాగుతోంది. హైడ్రాలజీ, నిపుణుల కమిటీ ఇంజినీర్లను కమిషన్ విచారించింది

## మాజీమంత్రి రోజాపై సీఐడీకి ఫిర్యాదు



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

'సీఎం కప్'ల పేరుతో క్రీడల శాఖ మాజీ మంత్రి ఆర్కే రోజా, శాప్ మాజీ ఛైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అనేక అవకతవకలకు పాల్పడ్డారని, వారిపై సీఐడీకి ఫిర్యాదు చేశామని రాష్ట్ర ఆత్యా–పాత్యా సంఘం సీఈవో ఆర్డీ ప్రసాద్ తెలిపారు.

## కువైట్ అగ్నిప్రమాదం.మృతుల్లో ముగ్గురు ఏపీ వాసులు



తెలంగాణవీణ,జాతీయం

* కువైట్‌లో బుధవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం
* మృతి చెందిన 49 మందిలో 45 మంది భారతీయులే
* అత్యధికంగా 24 మంది కేరళ కార్మికులు
* శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన ముగ్గురి సజీవ దహనం

## మండల కేంద్రాలు, పట్టణాల్లో రిమోట్ వర్క్ స్టేషన్లు: చంద్రబాబు



ఈనాడు, అమరావతి: "మన విద్యార్థులు, యువత కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అవకాశాలను అన్వేషించాలని భావిస్తున్నాం. ఇంట్లో ఉంటూ పనిచేసుకునే రిమోట్ ఉద్యోగాలు అందుబాటులో ఉంటే చదువుకుంటూనే పనిచేసుకునే వీలుంటుంది. దీనికోసం మండల కేంద్రాలు, పట్టణాల్లో కొన్ని రిమోట్ వర్క్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలనుకుంటున్నాం. ఇంట్లో.. లేదా అక్కడికి వెళ్లి పనిచేసుకోవచ్చు. ఉద్యోగవకాశాలు పెంచడమే మా మొదటి లక్ష్యం" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నైపుణ్యగణన దస్త్రంపై సంతకం చేసిన తర్వాత ఆయన... తద్వారా లబ్ధిపొందే విద్యార్థులు, యువతతో కాసేపు ముచ్చటించారు.

## ఒక్కొక్కరికి రూ. 7 వేలు

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో



పెన్షన్ల విషయంలో ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఎన్టీఆర్ భరోసా పేరుతో ఈ పథకాన్ని అమలు చేసేలా కొత్త జీవోను జారీ చేసింది. చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా.. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా.. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు చంద్రబాబు ప్రభుత్వం భరోసానిచ్చింది. పెన్షన్ల విషయంలో ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. గతంలో టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ పథకానికి పెట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పేరుతో ఈ పథకం ఇప్పుడు కొనసాగనుంది. గురువారం పెన్షన్ల పెంపు ఫైల్ పై చంద్రబాబు సంతకం చేయడంతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) నీరభ్ కుమార్ ప్రసాద్ తాజాగా ఉత్తర్వులు జారీచేశారు. చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా.. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా.. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు చంద్రబాబు ప్రభుత్వం భరోసానిచ్చింది. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఇప్పుడు అందుతున్న 3వేల పెన్షన్‌ను ప్రభుత్వం రూ. 4 వేలకు పెంచింది. ఈ పెన్షన్ పెంపు మొత్తం ఏప్రిల్ నెల నుంచే అమలు కానుంది. అంటే జూలై 1న ఇచ్చే పెన్షన్‌లో గడిచిన మూడు నెలల పెంపు డబ్బులు కూడా కలిపి వృద్ధులు, వితంతువులకు రూ. 7 వేలు ఇచ్చేలా జీవో జారీ చేసింది చంద్రబాబు ప్రభుత్వం

## పెద్దపల్లిలో దారుణం.. మైనర్ బాలిక పై హత్యాచారం

తెలంగాణవీణ, పెద్దపల్లి

* పెద్దపల్లి జిల్లాలోని కాట్నపల్లిలో ఘటన
* రైస్ మిల్లు వద్ద తల్లితో పాటు నిద్రిస్తున్న చిన్నారిని ఎత్తుకెళ్లి అఘాయిత్యం
* సీసీటీవీ దృశ్యాల ఆధారంగా నిందితుడు బలరాంను గుర్తించిన కార్మికులు

